


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త
J V NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 2 సంచిక -84 శుక్రవారం 6 జూన్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


# రెండు డీఏలకు ఓకే

## : రాష్ట్ర మంత్రివర్గంలో పలు కీలక నిర్ణయాలు

- ఒకటి ఇప్పుడే చెల్లింపు..రెండోది ఆరు నెలల్లో
- బకాయిలు ప్రతీనెలా చెల్లింపులు
- ఉద్యోగుల కోసం హెల్త్ కేర్ ట్రస్టు ఏర్పాటు
- సన్నధాన్యం పండించే రైతులకు
- ప్రోత్సాహకాలు..బోనస్ కొనసాగింపు
- నర్సింగ్ డైరెక్టరేట్ ఏర్పాటు
- ఐదున్నర గంటలపాటు సుదీర్ఘ భేటీ

హైదరాబాద్**జూన్5(జర్నలిస్ వార్త ):**
రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు రెండు డీఏలు ఇచ్చేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. వీటిలో ఒక డీఏను వెంటనే చెల్లించాలని, రెండో డీఏను మరో ఆరు నెలల్లో చెల్లించాలని నిర్ణయించింది. ఉద్యోగ విరమణ చేసిన వారిని తిరిగి నియమించుకోవద్దంటూ ఆయా సంఘాలు కోరిన నేపథ్యంలో, దానికి ప్రభుత్వం అంగీకరించింది. ఎన్నికల సమయంలో బదిలీ అయిన ఉద్యోగులను తిరిగి వారి పూర్వ స్థానాల్లోకి తీసుకొచ్చేందుకు సర్కారు ఓకే అన్నది. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో తీర్మానించారు. ఐదున్నర గంటలపాటు కొనసాగిన క్యాబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సంబంధిత వివరాలను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాకు వివరించారు. విలేకర్ల సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మిగతాది 2లో...



# హార్వర్డ్‌లో విదేశీ విద్యార్థులపై నిషేధం!




## ట్రంప్ సంచలన నిర్ణయం..

- హార్వర్డ్‌లో విదేశీ విద్యార్థులపై ట్రంప్ నిషేధాజ్ఞలు
- జాతీయ భద్రతే ప్రధాన కారణమన్న వైట్‌హౌస్
- ప్రస్తుత విద్యార్థుల వీసాల రద్దుకు కూడా ఆదేశాలు
- ఇంకా అధికారికంగా స్పందించని హార్వర్డ్
- ట్రంప్ చర్యపై విద్యా, దౌత్య వర్గాల్లో తీవ్ర ఆందోళన
- అమెరికా విద్యా విధానంలో భారీ మార్పుగా విశ్లేషణ

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో చదువుకునేందుకు విదేశీ విద్యార్థులు అమెరికాలోకి ప్రవేశించకుండా నిషేధం విధిస్తూ బుధవారం ఒక కార్యనిర్వాహక ఉత్తర్వుపై ఆయన సంతకం చేశారు. ఈ చర్య ట్రంప్ ప్రభుత్వానికి, హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి మధ్య కొంతకాలంగా కొనసాగుతున్న వివాదాన్ని మరింత తీవ్రతరం చేసింది. మిగతాది 2లో...

## నేటి నుంచి ఏపీలో డీఎస్సీ

అమల్లో నిమిషం రూలు..



2లో.

# స్థానిక సమరంపై సుదీర్ఘ చర్చ

- కాళేశ్వరంపై ఎన్‌డిఎస్‌ఎ,విజిలెన్స్ నివేదికలపై
- మంత్రులఅభిప్రాయాలు తెలుసుకున్నసిఎం రేవంత్
- విద్యాశాఖలోమరో డైరెక్టర్ నియామకం
- విద్యుత్ శాఖలో 300పోస్టులకు కేబినెట్ గ్రీన్‌సిగ్నల్
- స్పెషల్ ఎక్సైజ్ సెస్ అమలుకుఅంగీకారం
- హామ్‌విధానంలో రోడ్ల నిర్మాణం
- కొత్తగూడెంహెల్త్ సైన్స్ వర్శిటీకిమన్మోహన్ పేరు



2లో.




## హైదరాబాద్‌లో రఫేల్ విడిభాగాల తయారీ

- రఫేల్ విమానాల అంశంలో కీలక ముందడుగు..
- రఫేల్ యుద్ధ విమానాల ప్రధాన భాగాల తయారీపై ఒప్పందం
- టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్, ఫ్రాన్స్‌కు చెందిన దసో ఏవియేషన్ మధ్య డీల్
- హైదరాబాద్‌లో రఫేల్ విడిభాగాల ఉత్పత్తి
- 2028 ఆర్థిక సంవత్సరం నాటికి తయారీ ప్రారంభం లక్ష్యం
- ఫ్రాన్స్ వెలుపల రఫేల్ విడిభాగాల తయారీ ఇదే మొదటిసారి

2లో

## మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ

ఎన్‌కౌంటర్‌లో మరో అగ్రనేత సింహాచలం మృతి



2లో

## ఘోష్ కమిషన్ విచారణకు నేడు ఈటల



2లో.

# పర్యావరణ పరిరక్షణలో ఎపిని అగ్రగామిగా నిలబెడతాం

- వచ్చే నాలుగేళ్లలో ఐదు కోట్ల మొక్కలు నాటడం లక్ష్యం
- వచ్చే ఏడాదికల్లా ప్లాస్టిక్ వినియోగం లేకుండా చేస్తాం
- వ్యర్థాలతో విద్యుత్ ఉత్పత్తికి ప్రాధాన్యం ఇస్తాం
- రాఖీ రోజున అన్నల నక్షత్రానికి అనుగుణంగా విత్తనాల పంపిణీ
- వనజీవి రామయ్య స్ఫూర్తిని మువలేము
- పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో చంద్రబాబు
- పవన్ కళ్యాణ్‌తో కలసి మొక్కలు నాటిని బాబు

అమరావతి,**జూన్5(జర్నలిస్ వార్త ):**
వచ్చే నాలుగేళ్లలో ఐదు కోట్ల మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. రాజధాని అమరావతి పరిధిలో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. అనంతవరం గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారాయణ పాల్గొన్నారు.



## అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణ

స్వీయ రక్షణ టీములుగా స్నేహకమిటీలు

స్త్రీ, శిశు సంక్షేమ శాఖమంత్రి సీతక్క



2లో.

# నేటి నుంచి ఏపీలో డీఎస్సీ

## అమల్లో నిమిషం రూలు..

**అమరావతి జూన్5(జర్నలిస్ వార్త ):**
విజయవాడ: ఏపీ మెగా డీఎస్సీ పరీక్షలు శుక్రవారం ప్రారంభం కానున్నాయి. జూన్ 6వ తేదీన ప్రారంభం అయ్యే పరీక్షలు.. జులై 6వ తేదీన ముగియనున్నాయి. ప్రతీ రోజూ రెండు సెషన్ల వారీగా పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9.30 నుంచి 12 వరకు ఓ సెషన్.. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.30 వరకు ఇంకో సెషన్ ఉండనుంది. ఈ పరీక్షలకు సంబంధించి విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. హాల్ టికెట్లకు సంబంధించి అభ్యర్థులకు విద్యాశాఖ ఓ వెసులుబాటును కల్పించింది. అందులో ఏవైనా తప్పులు ఉంటే పరీక్ష కేంద్రాల వద్ద సరిచేసుకోవచ్చని ప్రకటించింది.

విజయవాడ: ఏపీ మెగా డీఎస్సీ పరీక్షలు శుక్రవారం ప్రారంభం కానున్నాయి. జూన్ 6వ తేదీన ప్రారంభం అయ్యే పరీక్షలు.. జులై 6వ తేదీన ముగియనున్నాయి. ప్రతీ రోజూ రెండు సెషన్ల వారీగా పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9.30 నుంచి 12 వరకు ఓ సెషన్.. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.30 వరకు ఇంకో సెషన్ ఉండనుంది. ఈ పరీక్షలకు సంబంధించి విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. హాల్ టికెట్లకు సంబంధించి అభ్యర్థులకు విద్యాశాఖ ఓ వెసులుబాటును కల్పించింది. అందులో ఏవైనా తప్పులు ఉంటే పరీక్ష కేంద్రాల వద్ద సరిచేసుకోవచ్చని ప్రకటించింది.

శుక్రవారం మొత్తం 154 సెంటర్లలో పరీక్షలు జరగనున్నాయి. ఆన్‌లైన్ విధానం ద్వారా అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారు. విద్యార్థులు నిమిషం ఆలస్యంగా వచ్చినా లోపలికి అనుమతించబోమని విద్యాశాఖ అధికారులు స్పష్టం చేశారు. నిమిషం రూలును దృష్టిలో పెట్టుకుని అభ్యర్థులు ముందుగానే ఎగ్జామ్ సెంటర్లకు వెళ్లటం ఉత్తమం. ఇక, హాల్ టికెట్‌లో తప్పులు ఉంటే అభ్యర్థులు భయపడాల్సిన అవసరం లేదు. పరీక్ష కేంద్రాల వద్దే వాటిని సరి చేసుకునే అవకాశం ఉంది.

హాల్ టికెట్లో ఫొటో లేకపోతే రెండు ఫొటోలను తీసుకెళ్లాలి. ఆధార్, ఓటర్ ఐడీ, పాన్ కార్డు వంటి ధ్రువీకరణ పత్రాలను చూపించాలి. ఏపీ మెగా డీఎస్సీలో భాగంగా మొత్తం 16,347 పోస్టులు భర్తీ చేయనున్నారు. ఇక, మెగా డీఎస్సీకి 3,35,401 మంది అప్లై చేసుకున్నారు. అన్ని పోస్టులకు కలిపి 5,77,417 మంది అప్లికేషన్లు అందాయి. కొంతమంది తమ అర్హతలకు అనుగుణంగా ఒకటి కంటే ఎక్కువ పోస్టులకు దరఖాస్తు చేసుకున్నారు.

# హైదరాబాద్‌లో రఫేల్ విడిభాగాల తయారీ

## ● రఫేల్ విమానాల అంశంలో కీలక ముందడుగు..

హైదరాబాద్**జూన్5(జర్నలిస్ వార్త ):**
భారత రక్షణ రంగంలో స్వావలంబన దిశగా 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమంలో మరో ముందడుగు పడింది. భారత వైమానిక దళానికి వెన్నెముకగా ఉన్న రఫేల్ యుద్ధ విమానాలకు చెందిన అత్యంత కీలకమైన భాగాలను ఇకపై హైదరాబాద్‌లో తయారు చేయనున్నారు. ఈ మేరకు ఫ్రాన్స్‌కు చెందిన రఫేల్ మాతృ సంస్థ డసో ఏవియేషన్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ (టీఏఎస్ఎల్) మధ్య ఒక ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం, రఫేల్ యుద్ధ విమానాల ప్రధాన విడిభాగాలను హైదరాబాద్‌లోని టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ప్లాంట్‌లో ఉత్పత్తి చేస్తారు. రఫేల్ విమాన భాగాలను ఫ్రాన్స్ వెలుపల తయారు చేయడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఏరో స్పేస్ రంగంలో భారతదేశం సాధిస్తున్న ప్రగతికి, పెరుగుతున్న తయారీ సామర్థ్యానికి ఈ ఒప్పందం ఒక నిదర్శనంగా నిలుస్తుంది.

2028 ఆర్థిక సంవత్సరం నాటికి ఈ విడిభాగాల ఉత్పత్తిని ప్రారంభించాలని టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లక్ష్యంగా పెట్టుకుంది. దీనికోసం అవసరమైన ఏర్పాట్లను సంస్థ వేగవంతం చేయనుంది. ఈ సందర్భంగా డసో ఏవియేషన్ ఛైర్మన్ అండ్ సీఈవో ఎరిక్ ట్రాపియర్ మాట్లాడుతూ, "భారత్‌లో మా కార్యకలాపాలను మరింత విస్తరించడంలో ఇది ఒక నిర్ణయాత్మక ముందడుగు. భారత రక్షణ రంగానికి మా సేవలను అందించే అవకాశాన్ని మరింతగా పెంచుతున్నందుకు సంతోషిస్తున్నాం. ఈ నిర్ణయం ద్వారా నాణ్యమైన సేవలు అందిస్తూ సైనిక అవసరాలను తీర్చడంలో సహాయపడుతుంది" అని తెలిపారు. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ (టీఏఎస్ఎల్) సీఎండీ సుకరన్ సింగ్ ఈ ఒప్పందంపై హర్షం వ్యక్తం చేశారు. "భారత రక్షణ రంగ చరిత్రలో ఇది ఒక మైలురాయి వంటిది. డసో ఏవియేషన్‌తో కుదిరిన ఈ ఒప్పందం, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ తయారీ నైపుణ్యాలను, సామర్థ్యాలను మరోసారి ప్రపంచానికి తెలియజేస్తుంది. భారతదేశ వైమానిక, రక్షణ వ్యవస్థల అభివృద్ధిలో ఇది ఒక ముఖ్యమైన పురోగతిని సూచిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు.

# ఘోష్ కమిషన్ విచారణకు నేడు ఈటల

హైదరాబాద్ :**జూన్5(జర్నలిస్ వార్త ):**
కాళేశ్వరం ప్రా జెక్టు నిర్మాణంలో నాణ్యతలోపాలు, అవినీతి ఆ రోపణలపై జస్టిస్ పిసి ఘోష్ నేతృత్వంలోని కా ళేశ్వరం కమిషన్ శుక్రవారం నుంచి రాజకీయ ప్రతినిధులను విచారించనున్నది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ, అన్నారం, సుం దిళ్ల బ్యారేజీల నిర్మాణంలో లోపాలు, డిజైన్, నాణ్యత ప్రమాణాలు, ఆర్థిక అంశాలు వంటి వాటిపై కమిషన్ ఇప్పటికే నీటిపారుదల శాఖ ఇంజినీర్లను, రిటైర్డ్ ఇంజినీర్లను, నిర్మాణ సం స్థల ప్రతినిధుల నుంచి అఫిడవిట్లను స్వీకరించి వాటి ఆధారంగా జస్టిస్ పిసి ఘోష్ క్రాస్ ఎగ్జామినేషన్ చేసిన సంగతి తెలిసిందే. విచారణలో భాగంగా కంట్రోలర్ అండ్ అడిటర్ జనరల్(కాగ్), నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డిఎస్ఎ) నివేదికలను కూడా కమిషన్ పరిగణలోకి తీసుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఆర్థిక మంత్రిగా వ్యవహరించిన ఈటల రాజేందర్‌ను శుక్రవారం కమిషన్ ముందు హాజరుకానున్నారు. ఈనెల 9వ తేదీ సోమవారం రోజున నీటిపారుదల శాఖ మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కమిషన్ ముందుకు రానున్నారు. ఈనెల 11వ తేదీ బుధవారం రోజున మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును కూడా కమిషన్ విచారించనున్నది. రాజకీయప్రతినిధుల విచారణలు తదుపరి కమిషన్ తుది నివేదికను ఈనెలాఖరులోగా ప్రభుత్వానికి అందజేస్తుంది.

# అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణ

## స్వీయ రక్షణ టీములుగా స్నేహకమిటీలు

## స్త్రీ, శిశు సంక్షేమ శాఖమంత్రి సీతక్క

హైదరాబాద్ **జూన్5(జర్నలిస్ వార్త ):**

బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహ కమిటీలను ఏర్పాటు చే స్తామని స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క వెల్లడించారు. స్వీయ రక్షణ టీములుగా స్నేహ కమిటీ లు పనిచేస్తాయని తెలిపారు. రెండు రోజుల పాటు జరిగిన మేధోమథన సదస్సు ముగింపు సభలో గురువారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొని మాట్లాడారు. మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నో కొత్త ఆలోచనలకు ఈ సదస్సు ప్రాణం పోసిందన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఇలాంటి సదస్సులు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మహిళా శిశు సంక్షేమం కో సం నిపుణులతో ఒక అడ్వైజరీ కమిటీ నియమిస్తామని తెలిపారు. అంగన్వాడీ టీచర్ల ద్వారా అమ్మాయిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహన కల్పిస్తామని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మహిళా బా లికల భద్రత మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలను గుర్తించి అంగన్వాడీలను వారితో అనుసంధానం చేస్తామన్నారు. ఆకాశాన్ని చీల్చుకొని అమ్మాయిలు అంతరిక్షానికి వెళ్లినా భూమి మీద కొన్నిసార్లు ర క్షణ కరువు అవుతుందన్నారు. అందుకే అమ్మాయిల స్వీయ రక్షణ కోసం బాలికా రక్షక టీముల ను ఏర్పాటు చేస్తామన్నారు. అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణకు గురవుతారని, అమ్మాయిలను ముట్టుకుంటే కఠిన శిక్షలు ఉంటాయని హె చ్చరించారు. అమ్మాయిల పట్ల చెడుగా ప్రవర్తిస్తే ఇలాంటి శిక్షలు అనుభవించాల్సి వస్తుందో అబ్బాయిలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. మహిళల హక్కుల మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించి మహిళా భద్రత కోసం పటిష్టమైన విధానాలను రూపొందిస్తామన్నారు. చాలా చోట్ల ముళ్ళ పొదల్లో, చెత్తకుప్పల్లో అప్పుడే పుట్టిన బిడ్డలను వదిలేసి వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చీమలు, కుక్కలు, చెత్త, ముండ్ల మధ్య శిశువుల ప్రాణాలు పోతున్నాయని, దీన్ని నివారించేందుకు వీలున్న చోట ఊయలలను ఏర్పాటు చేస్తామన్నారు. పుట్టిన బిడ్డలను పారేయకుండా ఏర్పాటు చేసిన ఊ యలలో వదిలేస్తే వారి బాధ్యతను మేమే స్వీకరిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ ఏ ర్పాటై పదేళ్లైనా ఇప్పటికీ బాల్య వివాహ నిరోధక చట్ట రూల్స్‌ను అడాప్ట్ చేసుకోకపోవడం బాధాకరమని, త్వరలో రూల్స్‌ను అడాప్ట్ చేసుకుంటామని సీతక్క తెలిపారు.

# హార్వర్డ్‌లో విదేశీ విద్యార్థులపై నిషేధం!

(మొదటి పేజి తరువాయి)
అంతేకాకుండా ఇప్పటికే హార్వర్డ్‌తో సంబంధం ఉన్న అంతర్జాతీయ విద్యార్థుల వీసాలను రద్దు చేసే ప్రక్రియను ప్రారంభించే అధికారాన్ని ఈ ఉత్తర్వు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోకు కట్టబెట్టింది. ఇది అమెరికా ఉన్నత విద్యా విధానంలో, అంతర్జాతీయ విద్యార్థుల రాకపోకల విషయంలో ఒక కీలక మార్పుగా పరిగణిస్తున్నారు. క్యాంపస్‌లో యూదు వ్యతిరేకత (యాంటీసెమిటిజం), పౌర హక్కుల ఉల్లంఘనల ఆరోపణల నేపథ్యంలో, విదేశీ విద్యార్థులను చేర్చుకునే హార్వర్డ్ హక్కును రద్దు చేయడానికి డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ చేసిన ప్రయత్నాలను ఒక ఫెడరల్ న్యాయమూర్తి కొద్ది వారాల క్రితమే ఇంజంక్షన్ ద్వారా నిరోధించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ కొత్త ఉత్తర్వు వెలువడింది. ఈ కార్యనిర్వాహక ఉత్తర్వుకు మద్దతుగా వైట్ హౌస్ విడుదల చేసిన ప్రకటనలో పలు అంశాలను ప్రస్తావించారు. క్యాంపస్‌లో నెలకొన్న యూదు వ్యతిరేకత, విశ్వవిద్యాలయం వైవిధ్యం, సమానత్వం, చేరిక (%ణఇఅజవతీంత్ఎ, జునబత్ఎ, ఖఅఎ ×అఎశ్రీబంఱశీఅ% – డీఈఐ) కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడం, పెరుగుతున్న క్యాంపస్ క్రైమ్ రేట్లు, ఫెడరల్ రికార్డుల అభ్యర్థనలకు హార్వర్డ్ అనుగుణంగా వ్యవహరించకపోవడం వంటి కారణాలను అందులో పేర్కొన్నారు. ఆఫ్రికా, మధ్యప్రాచ్యంలోని 12 దేశాల నుంచి ప్రవేశాన్ని నిషేధించడానికి, అలాగే మరో ఏడు దేశాల నుంచి ప్రవేశాన్ని పరిమితం చేయడానికి ట్రంప్ ప్రభుత్వం ఇటీవల చేసిన ప్రయత్నాలకు కొనసాగింపుగా ఈ తాజా ఉత్తర్వు కనిపిస్తోంది.

ఈ నిషేధంపై హార్వర్డ్ విశ్వవిద్యాలయం ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. విద్యా నైపుణ్యం మరియు ప్రపంచ స్థాయి ప్రతిష్ట కోసం తన విభిన్న అంతర్జాతీయ విద్యార్థుల సమూహంపై ఎక్కువగా ఆధారపడే ఈ సంస్థ, గతంలో కూడా విదేశాల నుంచి విద్యార్థులను చేర్చుకునే తమ సామర్థ్యాన్ని దెబ్బతీసే ఫెడరల్ ప్రయత్నాలను సవాలు చేస్తూ న్యాయపోరాటం చేసింది.

ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం విద్యా, దౌత్య వర్గాల్లో తీవ్ర వివాదాన్ని రేకెత్తించింది. ఈ ఉత్తర్వు విద్యా స్వేచ్ఛకు ప్రమాదకరమైన సంకేతమని, ఉన్నత విద్య మరియు పరిశోధనలలో ప్రపంచ నాయకుడిగా అమెరికాకున్న ఖ్యాతిని ఇది దెబ్బతీస్తుందని విమర్శకులు వాదిస్తున్నారు. ఈ నిర్ణయంపై న్యాయపరమైన సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉన్నందున... హార్వర్డ్‌లో, ఇతర అమెరికా విశ్వవిద్యాలయాలలో అంతర్జాతీయ విద్యార్థుల నమోదుపై దీర్ఘకాలిక ప్రభావం ఎలా ఉంటుందో ఇప్పుడే చెప్పలేని పరిస్థితి నెలకొంది.

# మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ

## ఎన్‌కౌంటర్‌లో మరో అగ్రనేత సింహాచలం మృతి

### నెలలోపే నంబాల తరవాత మరో అగ్రనేత హతం - సింహాచలంపై కోటి రివార్డు ఉన్నట్లు పోలీసుల ప్రకటన

రాయ్‌పూర్,**జూన్5(జర్నలిస్ వార్త ):**
మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. అయితే ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మృతి చెందారు. వారిలో కేంద్ర కమిటీ సభ్యుడు టెంటు లక్ష్మీ నరసింహాచలం అలియాస్ గౌతమ్ ఉన్నారు. ఆయన తలపై రూ. కోటి రివార్డు ఉంది. ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు కీలక మావోయిస్టులు మృతి చెందినట్లు తెలుస్తోంది. జిల్లాలో విస్తరించిన నేషనల్ పార్క్‌లో కాల్పులు కొనసాగుతున్నాయి. నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భారీగా మావోయిస్టులు ఉన్నట్లు– భద్రతా బలగాలకు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో భద్రతా బలగాలు ఆ ప్రాంతానికి చేరుకుని కూంబింగ్ చేపట్టాయి. ఈ విషయాన్ని గమనించి భద్రతా బలగాలపైకి మావోయిస్టులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులకు దిగాయి. పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం ఆయన స్వగ్రామం. కాగా, ఈ ఘటనలో పలు ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మావోయిస్టు అగ్రనాయకుడు నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ జరిగిన నెలరోజుల్లోపే ఆ పార్టీకి మరో భారీ ఎదురు దెబ్బ తగిలింది. బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తెంటు– లక్ష్మీ నరసింహాచలం మృతిచెందాడు. అతడు సుధాకర్‌గా పార్టీలో ప్రసిద్ధి చెందాడు. అతడికి గౌతమ్, ఆనంద్, చంటి బాలకృష్ణ రామరాజు, సోమన్న అనే మారు పేర్లు ఉన్నాయి. ఆయన స్వస్థలం ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం. గత 40 ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో ఉన్న సుధాకర్‌పై రూ. కోటి రివార్డు ఉంది. 2004లో ప్రభుత్వంతో జరిగిన శాంతి చర్చల్లో ఆయన పాల్గొన్నారు. ఇంద్రావతి –టైగర్ రిజర్వ్‌లో మావోయిస్టు సీనియర్ నేతలు ఉన్నట్లు భద్రతా దళాలకు పక్కా సమాచారం అందడంతో.. డీఆర్‌జీ, ఎస్‌టీ–ఎఫ్ దళాలు ఆ ప్రాంతాన్ని దిగ్బంధించి తనిఖీలు మొదలుపెట్టాయి. ఈ క్రమంలో తెల్లవారుజామున దళాలు–మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఆపరేషన్‌లో కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ నేలకొరిగినట్లు సమాచారం. బీజాపూర్ ఎస్పీ డాక్టర్ జితేంద్ర యాదవ్ ఈ ఎన్‌కౌంటర్‌ను ధ్రువీకరించారు. అయితే సుధాకర్ మృతికి సంబంధించి ఎటువంటి ప్రకటను ఆయన జారీ చేయలేదు. బీజాపూర్ అడవుల్లో సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఎన్‌కౌంటర్ జరిగిన స్థలం నుంచి పెద్దమొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకొన్నారు. ఆరునెలల వ్యవధిలో మావోయిస్టు కేంద్ర కమిటీ–కి చెందిన ముగ్గురు నాయకులను దళాలు ఎన్‌కౌంటర్ చేయడం గమనార్హం. ఇక తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు, మావోయిస్ట్ పార్టీ మాజీ ప్రెస్ ఇన్‌ఛార్జి బండి ప్రకాశ్, స్పెషల్ జోన్ కమిటీ– సీనియర్ లీడర్ పాపారావు కూడా అక్కడే ఉన్నట్లు తమకు సమాచారం అందినట్లు– బస్తర్ ఐజీ పి.సుందర్ రాజు ప్రకటన జారీ చేశారు. ప్రకాశ్ మావోయిస్టుల నియామకాలు, ప్రచారం, దక్షిణ బస్తర్‌లో కార్యకలాపాలను పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఇతడిపై రూ.25 లక్షల రివార్డు ఉంది. ఇక పాపారావు గెరిల్లా యుద్ధతంత్ర నిపుణుడు. ఉచ్చులు పన్నడంలో దిట్టగా పేరుంది. చాలా ఐఈడీ ఇతర దాడుల్లో అతడు మోస్ట్‌వాంటెడ్‌గా ఉన్నాడు. అతడిపై రూ.20లక్షల రివార్డు ఉంది. వీరిద్దరికి సంబంధించిన సమాచారం వెల్లడి కాలేదు. కేవలం మూడు వారాల వ్యవధిలో అగ్రనేతలను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా చత్తీస్‌గఢ్‌లో జరిగిన పలు ఎన్‌కౌంటర్‌లలో ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతిచెందారు. అలాగే ప్రభుత్వం ఎదుట మరికొంతమంది మావోలు లొంగిపోయారు. మరోవైపు ఇంకొంతమంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేశారు.

# రెండు డీఏలకు ఓకే

రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు రెండు డీఏలు ఇచ్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

– ఒక డీఏను వెంటనే చెల్లించాలని, రెండో డీఏను మరో ఆరు నెలల్లో చెల్లించాలని నిర్ణయం తీసుకుంది.
– 2023 జనవరి 1వ తేదీ నుంచి బకాయి ఉన్న డీఏలలో ఒక డీఏను వెంటనే చెల్లిస్తుంది. అప్పటి నుంచి ఇప్పటివరకు బకాయి పడ్డ ఎరియర్స్ ను 28 వాయిదాల్లో చెల్లిస్తారు.
– మరో డీఏ ను వచ్చే ఏప్రిల్ లో ప్రకటించాలని నిర్ణయం తీసుకుంది.
– ఉద్యోగ సంఘాలతో జరిపిన చర్చల వివరాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క క్యాబినెట్‌కు నివేదించారు.
– ఉద్యోగుల డిమాండ్లపై మే 6 వ తేదీన ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధికారుల కమిటీ తమ నివేదికను సమర్పించింది.
– ఉద్యోగులు ఇచ్చిన 57 డిమాండ్లను పరిశీలించిన మంత్రివర్గం. అధికారుల కమిటీ నివేదిక ప్రకారం కొన్ని అంశాలను ఆమోదిం చగా, కొన్నింటిని పరిశీలనకు స్వీకరించింది.
– ఉద్యోగులకు సంబంధించిన బకాయిలను ఇకపై ప్రతి నెలా క్రమపద్ధతిలో చెల్లించాలని నిర్ణయం తీసుకుంది. ప్రతి నెలా రూ.700 కోట్లు వీటికి చెల్లించాలని నిర్ణయం.
– ఉద్యోగుల హెల్త్ కార్డులకు సంబంధించి మంత్రి వర్గం కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగ సంఘాల అభ్యర్థన మేరకు హెల్త్ కేర్ ట్రస్ట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీనికి సీఎస్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ట్రస్ట్‌లో సభ్యులుగా ఉంటారు. హెల్త్ కార్డు కోసం ఉద్యోగులు ప్రతీనెలా రూ.500 చెల్లిస్తే, అంతే మొత్తంలో ప్రభుత్వం కూడా రూ.500 చెల్లించేందుకు నిర్ణయం
– ప్రతి సంవత్సరం సెప్టెంబర్లో డీపీసీ వేయనుంది.
– స్టేట్ లెవల్ మెడికల్ ఇన్వ్యాలిడేషన్ కమిటీ ఏర్పాటు చేసేందుకు అంగీకరించింది.
– జాయింట్ స్టేట్ కౌన్సిల్, మరియు అసోసియే షన్లను రికగ్నిషన్ చేసేందుకు ఒప్పుకుంది.
– జీవో 317లో ఇంకా కొన్ని కేటగిరీలను చేర్చాలని నిర్ణయం తీసుకుంది.
– రాష్ట్రంలో నర్సింగ్ డైరెక్టరేట్ ఏర్పాటుకు ఆమోదం
– అంగన్‌వాడీల రిటైర్‌మెంట్ బెనిఫిట్లను రూ.2 లక్షలకు పెంచేందుకు సానుకూల నిర్ణయం
– అద్దె వాహనాల పెండింగ్ బిల్లుల క్లియరెన్సుకు అంగీకారం, వాహనాల అద్దెలను పెంచేందుకు నిర్ణయం
– కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన స్వర్గీయ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు పెట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది.
– రాష్ట్రంలో సన్న ధాన్యం పండించే రైతులను ప్రోత్సహించాలని మంత్రివర్గం నిర్ణయించింది.
– సన్నాలకు బోనస్ తో రైతులకు లబ్ధి చేకూరిందని, సన్న వడ్లకు బోనస్ కొనసాగించాలని మంత్రివర్గం నిర్ణయించింది.
– స్వయం సహాయక సంఘాలకు ప్రమాద బీమా పథకం అమలుకు రూ. 38.5 కోట్లు స్త్రీనిధికి కేటాయించాలని నిర్ణయం. ఇన్సూరెన్స్ కంపెనీలకు ప్రీమియం చెల్లించ కుండా నేరుగా స్త్రీనిధి ద్వారా 385 మంది బాధిత కుటుంబాలకు ప్రమాదబీమా పరిహారం అందించాలని మంత్రివర్గం నిర్ణయం

# స్థానిక సమరంపై సుదీర్ఘ చర్చ

**కాళేశ్వరంపై ఎన్‌డిఎస్ఎ,విజిలెన్స్ నివేదికలపై మంత్రులఅభిప్రాయాలు తెలుసుకున్నసిఎం**

**విద్యాశాఖలోమరో డైరెక్టర్ నియామకం**

**విద్యుత్ శాఖలో 300పోస్టులకు కేబినెట్ గ్రీన్‌సిగ్నల్**

**స్పెషల్ ఎక్సైజ్ సెస్ అమలుకుఅంగీకారం**

**హామ్‌విధానంలో రోడ్ల నిర్మాణం**

**కొత్తగూడెంహెల్త్ సైన్స్ వర్శిటీకిమన్మోహన్ పేరు**

హైదరాబాద్ :**జూన్5(జర్నలిస్ వార్త ):**
ఈ నెలాఖరు లేదా, జూలైలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి సాధ్యాసాధ్యాలపై మం త్రివర్గం చర్చించింది. దీంతోపాటు ఉద్యోగుల డిమాండ్‌లపై మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చించింది. ఉద్యోగులకు సంబంధించి అధికారుల కమిటీ ఇచ్చిన నివేదికపై మంత్రివర్గం పలు సూచనలు చేసింది. ప్రభుత్వ


ఉద్యోగులకు డిఏ చెల్లింపులు, ఆరోగ్య భద్రతతో పాటు పెండింగ్ బిల్లుల చెల్లింపుపై మంత్రివర్గం చర్చించింది. 300 పేజీల ఎన్‌డిఎస్ఏ నివేదిక, 150 పేజీల విజిలెన్స్ నివేదికలపై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ఇవ్వగా ఆ నివేదికలపై మంత్రుల అభిప్రాయాలను సిఎం రేవంత్‌రెడ్డి అడిగి తెలుసుకున్నారు. వివిధ జిల్లాల్లోని ప్రభుత్వ భూములను టిజిఐఐసికి బదిలీ చేయాలని నిర్ణయించడంతో పాటు స్పె షల్ ఎక్సైజ్ సెస్ అమలు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. విద్యాశాఖలో మరో డైరెక్టర్ నియామకం చేపట్టాలని మంత్రి మండలి నిర్ణయించింది. విద్యుత్ శాఖలో 300 పోస్టుల కోసం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జహీరాబాద్ ఇండస్ట్రీయల్ అథారిటీ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మహిళా సంఘాలకు ప్రమాద బీమా అమలు కోసం రూ.38.5 కోట్లను స్త్రీనిధికి కేటాయించాలని కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇన్సూరెన్స్ కంపెనీలకు ప్రీమియం చెల్లించకుండా నేరుగా స్త్రీనిధి ద్వారా 385 బాధిత కుటుంబాలకు ప్రమాద బీమా పరిహారం అందించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ములుగులో పామాయిల్ ఫ్యాక్టరీకి 12 ఎకరాల భూమి కేటాయిస్తూ కేబినెట్ ఆమోదించింది. రూ.23 వేల కోట్లతో గ్రామీణ రోడ్లను ఆధునీకికరించాలని మంత్రివర్గం నిర్ణయం. కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దివంగత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా నామకరణం చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి యూనివర్సిటీ కార్యకలాపాలు ప్రారంభించమన్నారు. దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ కేరాఫ్‌గా కొత్తగూడెం నిలిచింది. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీతో తెలంగాణ ఖ్యాతి పెరగనుంది. ఈ మంత్రివర్గ సమావేశం సుమారుగా ఐదున్నర గంటల పాటు కొనసాగింది.

# ఆర్‌టిసి టూర్ ప్యాకేజీలను వినియోగించుకోవాలి

## - భూపాలపల్లి డిపో మేనేజర్ . ఇందు.

**భూపాలపల్లి/జూన్5(జర్నలిస్ట్ వార్త):** పుణ్యక్షేత్రాల దర్శనం కోసం ఆర్‌టిసి టూర్ ప్యాకేజీలను ప్రజలు వినియోగించుకోవాలని భూపాలపల్లి డిపో మేనేజర్ ఇందు అన్నారు. గురువారము భూపాలపల్లి ఆర్టీసి డిపోలో ఆమె విలేకరులతో మాట్లాడారు. టూర్ ),ఒక్క రోజులో భూపాలపల్లి నుండి కొమురవెల్లి, కొండ పోచమ్మ వేములవాడ, కొండా గట్టు, ధర్మపురి సందర్శించి రాత్రి -భూపాలపల్లికి ఎక్స్‌ప్రెస్ బస్సు చేరుకుంటుందని. ఒక్కొక్కరికి రానూ- ఫోను చార్జీలు :-680/-టూర్ 2),ఒక్క రోజులో భూపాలపల్లి నుండి భద్రచలం, పర్ణశాల , మల్లూరు దేవాలయాలను సందర్శించి రాత్రి -భూపాలపల్లికి ఎక్స్‌ప్రెస్ బస్సు చేరుకుంటుందని. ఒక్కొక్కరికి రానూ- ఫోను చార్జీలు 700 రూపాయలు. టూర్ 3 ఒక్క రోజులో భూపాలపల్లి నుంచి నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ సందర్శించి రాత్రి భూపాలపల్లికి ఎక్స్‌ప్రెస్ బస్సు చేరుకుంటుదని . ఒక్కొక్కరికి రానూ- ఫోను చార్జీలు 770రూపాయలు.టూర్ 4 రెండు రోజులలో భూపాలపల్లి నుండి బీజపల్లి ఆంజనేయ స్వామి ఆలయం ఆలంపూర్ జోగులాలు దేవాలయాలను సందర్శించి మరుసటి రోజు రాత్రి భూపాలపల్లికి సూపర్ లగ్జరీ చేరుకుంటుదని ఒక్కొక్కరికి రానూ - పోనూ చార్జీలు 1700రూపాయలు.టూర్ 5), రెండు రోజులలో భూపాలపల్లి నుండి విజయవాడ కనక - దుర్గా అమ్మవారి దేవాలయం, అన్నవరం శ్రీసత్యనారాయణ స్వామి సందర్శించుకొని మరుసటి రోజ రాత్రి భూపాలపల్లి కి సూపర్ లగ్జరీ చేరుకుంటుదని ఒక్కొక్కరికి రానూ...పోనూ చార్జీలు 2150రూపాయలు. ఇలా ఐదు రూట్లలో పుణ్యక్షేత్రాలు బస్సులు నడపాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఆ ర్టీసీ సేవలను ప్రతి ప్రయాణికులు



వినియోగించుకోవాలని ఆమె కోరారు. పూర్తి సమాచారం కోసం సెల్ నంబర్ 9959226707, 9701967519, 9849425319, 9908336391

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## -జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




**భూపాలపల్లి/జూన్5(జర్నలిస్ట్ వార్త):** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ప్లాస్టిక్‌కు చెక్ పెట్టండి %-% పర్యావరణాన్ని కాపాడండి అనే గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 5న జరుపుకునే ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఈ సంవత్సరం ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేద్దాం అనే నినాదంతో ప్రకటించారని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణం) ఆధ్వర్యంలో ప్రజలకు ప్లాస్టిక్ వినియోగం వచ్చే అనారోగ్య సమస్యపై అవగాహన కల్పించేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పర్యావరణ ప్రాధాన్యత, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలనే అంశాలపై మరింత ఫోకస్ చేయాలన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలుగుతున్న నష్టం గురించి వివరించారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలను ఉపయోగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అనంతరం స్వచ్ఛతపై ప్రతిజ్ఞ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిఆర్డీఓ బాలకృష్ణ, డిపిఓ వీరభద్రయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, పౌర సరఫరాల




అధికారి శ్రీనాద్, కెటిపిపి ఎస్ ఈ రామ ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు

## అధికారులకు తహశీల్దార్ స్వీట్ వార్నింగ్

**కల్లూరు/ జూన్ 5( జర్నలిస్టు వార్త):** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కల్లూరు రైతు వేదికలో ఎంపీడీవో దినసరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విపత్తుల నివారణ పై అవగాహన సదస్సు లో స్పెషల్ ఆఫీసర్ సునీత,తహశీల్దార్ పులి సాంబశివుడు పాల్గొన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విపత్తుల నివారణ చర్యల్లో అలసత్యం వహిస్తే వేటు తప్పదని అధికారులకు స్వీట వార్నింగ్ ఇచ్చారు. వచ్చే వర్షాకాలం లో మండల పరిధిలో అన్ని శాఖలకు సంబంధించిన అధికారులందరూ నివారణ చర్యల్లో అలసత్వం వహిస్తే ఉన్నతాధికారుల ఆదేశానుసారం చర్యలు తీసుకుంటామని అన్నారు. మండల వ్యాప్తంగా వర్షాకాలంలో ప్రజలకు, జంతువులకు ఎలాంటి ప్రాణహాని జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. వర్షాకాలంలో సంభవించే వైరల్ ఫీవర్,డెంగ్యూ, మలేరియా,టైపాడ్, కోవిడ్ వంటి




వ్యాధులు ప్రబలకుండా సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, నీరు నిలవ ఉండే ప్రదేశాలను గుర్తించి శుభ్రపరచాలని అధికారులను ఆదేశించారు. ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పని చేయాలని ప్రజల యొక్క సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని విధులు నిర్వర్తించాలని కోరారు. విపత్తు సమయంలో సంబంధిత అధికారులు ఆయా గ్రామాల్లో నివాసం ఉండేలా ప్రణాళిక తయారు చేసుకోవాలని ,ఆయా గ్రామాలకు సంబంధించిన కార్యదర్శులు, అంగన్వాడీటీచర్లు, ఆశా వర్కర్లు టీమ్గా ఏర్పడి సమన్వయంతో ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు. ఏ అధికారైన విపత్తుల సమయంలో ఇది నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్ ఆదేనుసారం టెర్మినేట్ చేస్తామని అధికారులను హెచ్చరించారు .గత సీజన్ లో జరిగిన పొరపాట్లు పునరావతం కాకుండా కొత్తగా వచ్చిన కార్యదర్శులు అధికారులు సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు .ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ రంజిత్ కుమార్ ఎంఈఓ నివేదిత, ఏపిఎం బీరవల్లి రాంబాబు ,ఏసీడీపీఓ రత్తమ్మ ,వైద్యాధికారులు నవ్య కాంత్, విద్యుత్ ఏఈ వెంకట్,గ్రామపంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి సూపర్వైజర్లు,అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ రంగాల కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

**ధర్మసాగర్/జూన్5(జర్నలిస్ వార్త ):** భవన నిర్మాణ రంగాల కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని బిఎన్నార్ కేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్ అన్నారు మనోహర్ మండల కేంద్రంలో గురువారం మాట్లాడుతూ కార్మిక సస్యలపై గత నెల 26.తారీఖున ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి వినతి పత్రం ఇవ్వడానికి వెళ్తున్న మా రాష్ట్ర అధ్యక్షులు ధరిపెల్లి చంద్రం గార్ని మరియు అన్ని జిల్లాలలో కార్మిక నాయకులను హరెస్ట్ చేశారని అన్నారు అయినా కూడా సుమారు 50 మంది కార్మికులతో కలిసి వెళితే పోలీస్ లు అడ్డగించి అడ్డుకున్నారని ఇది సరియైన విధానం కాదని కార్మికులను అరెస్ట్ చేయడం సరైన కాదని అన్నారు అనంతరం ముఖ్యమంత్రి పిఎకి ఇవ్వడం జరిగిందని తెలిపారు మరోసారి సమయం .ఇస్తానన్నారు. ఎప్పటికీ పది రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు కార్మికుల వుసేతడం లేదన్నారు కార్మికులంతా ఏకమై పోరాడాలని అన్నారు కార్మికుల కోసం ప్రమాద బీమా 1000000/ రూ. పెన్షన్ సౌకర్యం 5000/రూ ఇస్తామని చెప్పి సంక్షేమ బోర్డు నుండీ ఈవ్వలని ముఖ్య మంత్రి కోరుతున్నామని అన్నారు



అసంఘటిత కార్మికులు అంతస్తుల కోద్ధి అందమైన భవనాలు నిర్మిస్తూ ఆ నిర్మాణాల ద్వారా వస్తున్న 1% సెస్సు ద్వారా జమవుతున్న వేల కోట్ల రూపాయలు నిధి కార్మికుల కుటుంబాలకు ఆసరాగా నిలబడుతున్నది. ఆ విధంగా ఏర్పడిన ఆ నిధి నుండి కార్మికుల కుటుంబాల సంక్షేమం కోసం ఒకవేళ కార్మికుడు ఏదైనా ప్రమాదవశాత్తు చనిపోయిన, అంగవైకల్యం ఏర్పడిన, ఆ కుటుంబానికి అండగా ఉండాలన్న ఉద్దేశంతో ఆ కుటుంబానికి అందజేసే విధంగా కార్మిక చట్టాలను రూపొందించుకోవడం జరిగింది. కార్మిక శాఖ నుండి కార్మికులకు రావాల్సిన సంక్షేమ పథకాలకు చెందిన లబ్ధి నేరుగా లబ్ధిదారులు ఖాతాకి బదిలీ చేయడం ద్వారా ఈ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయడం జరిగేది. కానీ గత పది సంవత్సరాల కాలంలో కార్మిక శాఖలోని నిధులను ఇతర శాఖలకు మళ్లించడం ద్వారా సంక్షేమ పథకాల లబ్ధికి చేసుకున్న దరఖాస్తులకు నగదు జమ చేయడం కోసం నిధులు లేకపోవడం వల్ల తీవ్ర జాప్యం ఎదుర్కోవడం జరిగింది. ఉన్న కొద్దిపాటి నిధులను కొందరు దరఖాస్తుదారులకు మంజూరు చేయడం. వారు నిజమైన కార్మికులు కాకపోవడం, దళారుల ద్వారా దరఖాస్తు చేయబడిన దరఖాస్తులకు మాత్రమే సంక్షేమ పథకాల నిధులు జమ కావడం జరుగుతుందని అన్నారు. వెంటనే ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బావ నిర్మాణ కార్మిక రంగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### భూభారతి రెవెన్యూ సదస్సులో

# రైతుల దరఖాస్తు చేసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ ప్రవీణ్యా







ధర్మసాగర్/జూన్ 5(జర్నలిస్ట్ వార్త): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని ముప్పారం గ్రామంలో గురువారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొని రైతులకు అందుతున్న సౌకర్యాలు దరఖాస్తు చేస్తున్న విధానంపై దరఖాస్తు లు పరిశీలించారు. పట్టా పాస్ బుక్ ల కోసం రైతులు చేసుకున్న దరఖాస్తులను నిదానంగా ధర్మసాగర్ తాసిల్దార్ సదానందంతో కలిసి ప్రతి దరఖాస్తుదారున్ని పిలిచి వారి ముందు భూమి వివరాలు అడుగుతూ దరఖాస్తులను పరిశీలించారు. మండలం ఉన్న ప్రతి రైతు భూ సమస్యలపై భూభారతిలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు ముప్పారం గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ




**రాయపర్తి/జూన్5(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని ఊకల్ గ్రామం పిల్లి కుంట తండాకు చెందిన అజ్మీరా రవి( లాయర్) కుమారుడు అజ్మీరా అభినవ్ చంద్ర ఆనారోగ్యంతో మరణించగా గురువారం వారి పార్థివ దేహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటో హమ్యా నాయక్,మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, ఆకుల సురేందర్ రావు, మాచర్ల ప్రభాకర్,పెండ్లి మహేందర్ రెడ్డి, చిర్ర మల్లయ్య, ఎండి నయీమ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి అమ్మాయి పెళ్లికి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయం



**రాయపర్తి/జూన్5(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలోని కేసీఆర్ కాలనీకి చెందిన కోట బిక్షపతి కూతురు హేమలత -శివ వివాహనికి గురువారం మండలంలోని మైలార%శీ% గ్రామానికి చెందిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి 20000 రూపాయలు అందజేసి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి,మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,మాజీ ఎంపీటీసీ ఐత రా%శీ%చందర్,గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రాము,ఫౌండేషన్ ప్రతినిధిలు గాదె రవీందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్,మైస వెంకటేశం, శ్రీనివాస్ నాయక్‌లి తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే రెవిన్యూ సదస్సులు...

**అనంతగిరి జూన్5(జర్నలిస్ వార్త ):** ఏళ్ల నుంచి అపరస్కృతంగా ఉన్న భూ సమస్యలను పరిష్కరించే దిశగా రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆర్డిఓ సూర్యనారాయణ అన్నారు. గురువారం అనంతగిరి మండలం వసంతాపురం గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవిన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడారు. ప్రతి రైతు తమ భూమిపై హక్కులు కోల్పోకుండా సదస్సులో దరఖాస్తులు



చేసుకోవాలన్నారు. ఈ సదస్సులో రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. వాటిపై పరిష్కారం కోసం అక్కడే ఉన్న తహసిల్దార్ హిమబిందుతో మాట్లాడి వీటి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హిమబిందు ఆర్ ఐ ప్రసాద్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణం దినోత్సవం



పర్వతగిరి , జూన్ 5( జర్నలిస్ట్ వార్త) ప్రపంచ పర్యావరణం దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి, డీసీవో ఎం.నీరజ మేడం, ఎంపీడీఓ ఎం.శంకర్ నాయక్, హౌసింగ్ ఏ ఈ డి.ఉదయశ్రీ సోమారం గ్రామంలో సాయిబాబా గుడిలో మొక్కలు నాటడం ప్లాస్టిక్ నిషేధం గురించి ప్రతిజ్ఞ చేయించారు. గ్రామములోని కిరణం దుకాణదారులకు షాప్ లో ప్లాస్టిక్ కవర్లు వాడకూడదని, కస్టమర్లు ఎవరికీ వారే క్యారీ బ్యాగ్‌లు తెచ్చుకోవాలనీ, చికెన్ షాప్‌కి వెళ్లేవారు స్టీల్ బాక్స్ తిసుకెళ్లాలి అని ప్లాస్టిక్ వాడడం వల్ల ఆరోగ్యానికి హానికరం క్యాన్సర్ కు కారకం అని ప్లాస్టిక్ భూమిలో పడేస్తే 100 సంవత్సరాల వరకు అది భూమిలోనే ఉంటుందని, దానివలన చెట్లు పెరగక వాతావరణం మార్పులు వస్తాయి అని అవగాహన కల్పించడం జరిగింది. ఆదేవిధంగా జమలాపురం గ్రామములో పైలెట్ ప్రాజెక్ట్ లో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ పనులు సందర్శించారు. లబ్ధిదారులు త్వరగా ఇంటి నిర్మాణం పనులు చేయలని సూచించారు.

### బిఆర్ఎస్ జిల్లా యూత్ నాయకున్ని పరామర్శించిన

## మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి



**గణపురం/జూన్5(జర్నలిస్టు వార్త )** గణపురం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ జిల్లా యూత్ నాయకులు పాశి కంటి రామకృష్ణ బైక్ పై వెళ్తున్న క్రమంలో బైక్ అదుపుతప్పి కింద పడడంతో చేతికి గాయం కాగా ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న బిఆర్ఎస్ జిల్లా యూత్ నాయకున్ని శాసనసభమాజీ స్పీకర్ ,ఎమ్మెల్సీ శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదన చారి పరామర్శించారు. బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు రామకృష్ణను సంఘటన ఎలా జరిగిందని తెలుసుకొని త్వరగా గాయం నుండి కోలుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గణపురం బిఆర్ఎస్ పార్టీ నాయకులు డాక్టర్ జెన్నయ్య, కసిరెడ్డి వెంకన్న , ఖలీద్,సదానందం, కోటి, తంగళ్ళపల్లి వెంకన్న,సాయి, శ్రీకాంత్,శివ, రాజు,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# బడి సన్నాహక సమావేశం





ధర్మసాగర్ జూన్5(జర్నలిస్ట్ వార్త): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లోని డాక్టర్ అబ్దుల్ కలాం టీచింగ్ లర్నింగ్ సెంటర్ భవనంలో బడిబాట సన్నాహక సమావేశం మండల విద్యాధికారి డాక్టర్ రామ్ధన్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ధర్మ ప్రకాష్ సమన్వయకర్తగా వ్యవహరించి ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, అనిల్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం ముద్రించిన పాంప్లెట్స్ ను ఆవిష్కరించి, పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న మెరుగైన సదుపాయాల దృష్ట్యా,ధర్మసాగర్ మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లల్ని చేర్పించాలని అన్నారు. పరిశీలకులుగా హాజరైన కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ బద్దం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యాశాఖ జూన్ 6 నుండి 19 వరకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు నమోదు పెంచేందుకు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బడిబాట కార్యక్రమాన్ని అన్ని గ్రామాల విద్యాభిమానుల సహకారంతో విజయవంతం చేయాలని అన్నారు. జూన్ 6 నుండి 19 వరకు ప్రతిరోజు నిర్వహించాల్సిన విద్యాసంబంధ కార్యక్రమాల గురించి డాక్టర్ రామ్ధన్ సోదాహరణంగా వివరించారు. వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వారి పాఠశాలల్లో నిర్వహిస్తున్న బెస్ట్ ప్రాక్టీస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రథమ ఉపాధ్యాయులు మురళి, శ్రీనివాస్, నాగేశ్వరి ,సునంద, శ్రీనివాసరెడ్డి మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణం కోసం లంచం డిమాండ్

### ఎసిబికి దొరికి పోయిన ఆర్ఐ

నిర్మల్,**జూన్5(జర్నలిస్ వార్త )::** కొత్త ఇంటి నిర్మాణం కోసం అసెస్మెంట్ నెంబర్ కేటాయించడానికి సంబంధిత ఇంటి యజమాని నుండి డబ్బులు డిమాండ్ చేసిన ఆర్ఐ ఎసిబికి దొరికిపోయాడు. ఈ ఘటన గురువారం చోటుచేసుకుంది. నిర్మల్ మున్సిపాలిటీ కార్యాలయంలో ఆర్ఐగా విధులు నిర్వహిస్తున్న సంతోష్‌కుమార్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగి షోయబులు ఇంటి నిర్మాణం కోసం యజమాని నుండి డబ్బులు డిమాండ్ చేయడంతో సదరు వ్యక్తి ఎసిబిని సంప్రదించాడు. ఈ క్రమంలో కార్యాలయంలో లంచం తీసుకుంటుండగా వారిద్దరిని ఎసిబి డిఎస్పి విజయ్ కుమార్ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వారి వద్ద నుండి రూ.6 వేల నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలలో లంచం అడగడం నేరమని అన్నారు. అరెస్టు చేసిన ఇద్దరిని శుక్రవారం కరీంనగర్ కోర్టు హాజరుపరిస్తామని పేర్కొన్నారు.

--------------

# రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

### - సాగు చేసుకునే ప్రతీ రైతుకు హక్కులు కల్పించి పట్టాలిస్తాం..

### - చెల్పూర్ లో జరిగిన భూ భారతి అవగాహన సదస్సులో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..








**గణపురం/జూన్5(జర్నలిస్ వార్త ):** రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో తహశీల్దార్ సత్యనారాయణ స్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సులో భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సాగు చేసుకునే ప్రతి రైతుకు హక్కులు కల్పించి పట్టాలిస్తామన్నారు. రైతులు ఈ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో భూమికి పట్టాలు కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఒక్క రూపాయి లంచం లేకుండా పారదర్శకంగా పట్టాలిచ్చే కార్యక్రమానికి ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ధరణి స్థానంలో భూ భారతి తెస్తామని చెప్పిన ప్రకారం పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. ఈనెల 20వ తేదీ వరకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, ప్రజలు ఇచ్చిన ప్రతీ దరఖాస్తు రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి పట్టాలు జారీ చేస్తామని తెలిపారు. ప్రజలు రెవెన్యూ సదస్సులలో తమ భూ సమస్యలపై దరఖాస్తు ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, అధికారులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు


## అర్హులైన నిరుపేదలందరికీ

# దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు

### -గణపసముద్రం గణపేశ్వరాలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### :ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





**గణపురం/జూన్5(జర్నలిస్ట్ వార్త)** గణపురం మండలంలోని అర్హులైన పేద,నిరుపేదలందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వడం జరుగుతుందని, మొదటి విడతలో ఇళ్లు రానివారు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపురం మండలంగొల్లపల్లి,బసవరాజుపల్లి జంగుపల్లి,వెంకటేశ్వర్లపల్లి, ధర్మరావుపేట,నగరంపల్లి, కొండాపూర్, సీతారాంపూర్, అప్పయ్యపల్లి, కర్కపల్లి, మైలారం గ్రామాల్లో పర్యటించారు.ఆయా గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరీ పత్రాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా హౌసింగ్ పీడీ లోకీలాల్ ఇతర అధికారులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం చూస్తుంటే తానుభావోద్వేగానికి లోనయ్యానని అన్నారు.ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన అద్భుతంగా ఉంటుందని అన్నారు. గత పాలకులు ఎమ్మెల్యే నివాసాలు, ప్రభుత్వ భవనాల మీద పెట్టిన శ్రద్ధ పేద ప్రజల ఇండ్లపై పెట్టలేదని, పేద ప్రజల సొంతింటి కలను విస్మరించిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజాప్రభుత్వం రూ.22 వేల 500 కోట్ల రూపాయలను పేద ప్రజల సొంతింటి కల కోసం ఈ సంవత్సరం కేటాయించిందని, ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదల సంక్షేమం అజెండాగా పాలన కొనసాగిస్తున్నామని అన్నారు. గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని, ఎక్కడ లంచాలకు ఆస్కారం లేకుండా ఇండ్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాజకీయాలకు అతీతంగా నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం పెట్టే ప్రతి రూపాయి పేదలకు ఉపయోగపడాలని తాము ప్రయత్నిస్తున్నా మని అన్నారు. రైతులకు దాదాపు రూ.21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి రూ.2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాకు రూ.500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి రూ. 12 వేల రూపాయలకు పెంచామని అన్నారు. ప్రస్తుతం ప్రజలకు అందించే ఇండ్లు మొదటి విడత మాత్రమేనని, ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులు పలువురు మాట్లాడుతూ.. గత 10 సంవత్సరాల కాలంగా సొంతింటి కోసం అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ తమకు ఇళ్లు మంజూరు కాలేదని, సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహాయంతో తమకు ఇండ్లు మంజూరు కావడం సంతోషంగా ఉందని పలువురు మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం గణపురం మండల కేంద్రంలోని గణపేశ్వరాలయంలో సాస్కి నిధులు రూ.234 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా, గణపసముద్రం లో రూ.1128 లక్షలతో కాటేజీలు, బోటింగ్, రెస్టారెంట్ తో సహా వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. భూపాలపల్లి నియోజకవర్గాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు అన్ని విధాలా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ కమిటీ నాయకులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో సంభవించే వరదల పట్ల

# జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

### -జిల్లా అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**భూపాలపల్లి/జూన్/5 (జర్నలిస్ట్ వార్త):** వర్షాకాలంలో సంభవించే వరదల పట్ల జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం ఐడిఓసీ కార్యాలయ సమావేశపు హాలులో వర్షాకాలంలో వరదలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అన్ని శాఖల అధికారులతో సన్నద్ధత సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .గత అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని రాబోయే వర్షాకాలంలో వచ్చే వరదలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. మన జిల్లాకు ప్రత్యేక రిజర్వ్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 2023వ సంవత్సరంలో అత్యధిక వర్షపాతం నమోదయిందని, చెరువులు తెగిపోయి మోరంచపల్లి గ్రామంతో పాటు మరి కొన్ని గ్రామాలు వరద ముంపు గురయ్యాయని తెలిపారు. అలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా ఇరిగేషన్ అధికారులు ముందస్తుగా చెరువులను పరిశీలించి పటిష్టతను పరిశీలించి నివేదిక ఇవ్వాలని సూచించారు. చెరువు కట్టలను పరిశీలించాలని సూచించారు. చెరువులలో నీటి నిల్వలపై ప్రతి రోజు పై నివేదికలు అందించాలని తెలిపారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి శాఖల అధికారులు కల్వర్టులు, లోలెవల్ వంతెనలు, పాత వంతెనలను పరిశీలించి తగు రక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. పంచాయతి, మున్సిపాల్టీ అధికారులు గ్రామాలు, పట్టణ పరిధిలో వరదలు సంభవించే ప్రాంతాలల్లో చెత్త చెదారాలను తొలగించి. మురుగు కాల్వలు పరిశుభ్రం చేయాలన్నారు. వరద ప్రవాహానికి నీటి మునిగే గ్రామాలలో కాలువలల్లో వ్యర్థాలు వేయకుండా చూడాలని సూచించారు. నీటి నిల్వలు వల్ల మురుగునీటి కాల్వల నుండి నీరు పారి ప్రజలకు ఇబ్బందులు వస్తాయని తెలిపారు. గ్రామాలలోను, మున్సిపల్ పరిధిలోను శిధిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి వర్షాల సమయంలో సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. అంటు వ్యాధులు నియంత్రణకు దోమల మందు పిచికారి చేయాలని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు వరదలు సంభవించే ప్రాంతాలల్లోను, వాగులు, చెరువు కట్టలు, ముంపు ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు వరిగిపోకుండా దృఢంగా ఉండేంలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మత్స్య శాఖ ద్వారా గ్రామాల వారిగా గజ ఈతగాళ్లను అందుబాటులో తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా ముంపు ప్రాంత రైతులను అప్రమత్తం చేయాలని ఎరువులు, ఇతర వ్యవసాయ సంబంధిత వస్తువులు భద్రపరిచేలా అవగాహన కల్పించాలని సూచించారు. వరదలు సమయంలో వ్యవసాయ పనిముట్లు ముంపుకు గురికాకుండా ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు చర్యలలో భాగంగా ప్రసవ సమయం దగ్గర ఉన్న గర్భిణీ స్త్రీలను గుర్తించి సురక్షిత ప్రాంతాలను తరలించి వైద్య సేవలు అందించాలని తెలిపారు. నీటి నిల్వలు ఉన్న చోట దోమలు వ్యాప్తి నిరోదానిక్ ఆయిల్ బాల్స్ వేయాలని, ఆశా సిబ్బంది గ్రామాలలో క్షేత్ర స్థాయిలో వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, వర్షాకాలంలో కావలసిన వ్యాక్సిన్ లు ,ఇతర మందులను సమృద్ధిగా అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఆర్ డబ్ల్యూ ఈఎస్ శాఖ ద్వారా త్రాగు నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని క్లోరోస్కోప్ పరికరం ద్వారా ప్రతి రోజు నీటి నాణ్యతలను పరిశించాలని తెలిపారు.

అగ్నిమాపక, ఎస్డీఆర్ఎఫ్అధ్వర్యంలో 20 మంది ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని, అట్టి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఏదేని సమయంలో ఎక్కడ చెరువులు తెగినా వరదలు వచ్చిన అధికారులు వెంటనే స్పందించేందుకు సిద్ధంగా ఉండాలని పోలీస్ రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలని గత 5 సంవత్సరాలలో తహసీల్దార్ లు తమ మండలాల పరిధిలో ఎక్కడ ఎక్కడ వరదలు సంభవిస్తాయో అట్టి ప్రాంతాలను గుర్తించి కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు. ప్రతి మండలంలో సహాయక కేంద్రాల ఏర్పాటుకు గజ ఈతగాళ్ళ, అందుబాటులో ఉన్న బోట్లను రెడీ చేసే పెట్టుకోవాలని అందరూ అధికారులు సమన్వయంగా ఉంది ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్, పంచాయతి, డిఆర్డీఓ, తహశీల్దార్లు, ఎంపిడిఓలు,మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆమిర్ ఖాన్‌తో లోకేశ్ కనకరాజ్ సినిమా..

# అఫీషియల్ ప్రకటన

బాలీవుడ్ మిస్టర్ పర్‌ఫెక్ట్ ఆమిర్ ఖాన్ తన తదుపరి ప్రాజెక్టులపై వస్తున్న ఊహాగానాలకు తెరదించారు. ప్రముఖ తమిళ దర్శకుడు లోకేశ్ కనగరాజ్‌తో కలిసి ఓ భారీ సూపర్ హీరో సినిమా చేయబోతున్నట్లు ఆయన అధికారికంగా ప్రకటించారు. ఆమిర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'సితారే జమీన్ పర్' ఈ నెల 20న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సినిమా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ఆయన ఈ ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు.కొంతకాలంగా ఆమిర్ ఖాన్ తదుపరి సినిమాల గురించి ఇండస్ట్రీలో రకరకాల వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ముఖ్యంగా 2014లో సంచలన విజయం సాధించిన 'పీకే' సినిమాకు సీక్వెల్ రానుందని, అలాగే భారతీయ సినిమా పితామహుడు దాదాసాహెబ్ ఫాల్కే జీవిత కథ ఆధారంగా ఓ బయోపిక్ కూడా చేయనున్నారని ప్రచారం జరిగింది. అయితే, 'పీకే' సీక్వెల్ వార్తలను ఆయన ఖండించారు. లోకేశ్ కనగరాజ్‌తో చేయబోయే సినిమా గురించి స్పష్టతనిస్తూ, "నేను, లోకేశ్ కలిసి ఓ సినిమా చేస్తున్నాం. అది సూపర్ హీరో జానర్‌కు చెందిన కథ. భారీ స్థాయిలో తెరకెక్కే యాక్షన్ సినిమా ఇది. 2026 ద్వితీయార్థంలో ఈ సినిమా షూటింగ్ మొదలవుతుంది" అని ఆమిర్ తెలిపారు.


# 'పెద్ది'తో జాయిన్ అయిన జాన్వీ !



రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న 'పెద్ది' సినిమా షూటింగ్ జెట్ స్పీడ్‌గా రూపొందుతున్న విషయం తెల్సిందే. ఇప్పటికే విడుదల తేదీని ఫిక్స్ చేశారు. వచ్చే ఏడాది సమ్మర్‌కి ముందే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తామని దర్శకుడు బుచ్చిబాబు నుంచి ప్రకటన వచ్చింది. అధికారికంగా పోస్టర్‌ను సైతం విడుదల చేయడంతో అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. బుచ్చిబాబుకు ఉన్న కమిట్‌మెంట్ నేపథ్యంలో ఏమాత్రం ఆలస్యం కానివ్వకుండా అనుకున్న తేదీకి కచ్చితంగా పెద్ది సినిమాను తీసుకు వస్తాడు అనే విశ్వాసం ను ఆయన్ను నమ్మిన వారు, ఆయనకు అత్యంత సన్నిహితంగా ఉండేవారు చెబుతున్నారు.

ఉప్పెన సినిమాలో హీరోయిన్ కృతి శెట్టిని ఎంత అందంగా చూపించాడో మనం అంతా చూశాం, అంతే కాకుండా సినిమా కథలో ఆమె పాత్ర ప్రాముఖ్యత ఏంటో కూడా అందరికీ తెలిసిందే. ఆయన గురువు సుకుమార్ సైతం హీరోయిన్స్‌కు చాలా ప్రాముఖ్యత కల్పిస్తారు. పుష్ప లో రష్మిక రోల్ ఏంటో అందరికీ తెలిసిందే. గురువును ఫాలో అవుతూ తన ప్రతి కథలోనూ హీరోయిన్స్‌కు బుచ్చిబాబు పెద్ద పీట వేసే విధంగా రాసుకున్నట్లు తెలుస్తోంది. అదే నిజం అయితే పెద్ది సినిమాలో హీరోయిన్‌గా కనిపించబోతున్న జాన్వీ కపూర్‌కి లీడ్ రోల్ లభించే అవకాశాలు ఉన్నాయి. ఆ మధ్య పెద్ది లో జాన్వీ కపూర్ ఎలా ఉంటుంది అనే విషయంలో క్లారిటీ ఇచ్చారు.ఇప్పటికే రెండు మూడు షెడ్యూల్స్‌ను పూర్తి చేసినప్పటికీ హీరోయిన్ జాన్వీ కపూర్ రెండు మూడు రోజులు తప్ప ఎక్కువగా షూటింగ్‌లో పాలుపంచుకోలేదు. ఎట్టకేలకు రామ్ చరణ్‌తో కలిసి జాన్వీ కపూర్ ఫుల్ లెంగ్త్ పాత్రలో నటిస్తుంది. అందుకు సంబంధించిన షూటింగ్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం చరణ్, జాన్వీ కాంబోలో సన్నివేశాలు షూట్ చేస్తున్నారని, త్వరలోనే సినిమా నుంచి రొమాంటిక్ నెంబర్ షూటింగ్ అప్‌డేట్ కూడా వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. మొత్తానికి రామ్ చరణ్, జాన్వీ కపూర్‌ల జోడీని వెండి తెరపై చూడాలని కోరుకుంటున్న అభిమానులకు పెద్ది సినిమాతో ఆ డ్రీమ్ నెరవేరబోతుంది. జాన్వీ కపూర్ మరోసారి అందాలతో కిల్ చేస్తుందేమో చూడాలి.

పెద్ది సినిమాలో రామ్ చరణ్ లుక్ విషయంల క్లారిటీ ఉంది. పల్లెటూరి ఆటగాడిగా కనిపించబోతున్నాడు.



# ప్రతి అంశమూ ఇప్పుడు రాజకీయమే..

## -కమల్ కన్నడ వ్యాఖ్యలపై రానా

ప్రముఖ నటుడు కమల్ హాసన్ కన్నడ భాషపై చేసిన వ్యాఖ్యలు దుమారం రేపడంతో ఆయన నటించిన 'థగ్ లైఫ్' సినిమా కర్ణాటకలో నిషేధానికి గురైంది. నేడు ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా విడుదలవుతున్నప్పటికీ కర్ణాటకలో మాత్రం రిలీజ్‌కు నోచుకోలేదు. ఈ పరిణామాలపై టాలీవుడ్ నటుడు రానా దగ్గుబాటి స్పందించాడు. ప్రస్తుతం ఆయన నటిస్తున్న 'రానా నాయుడు 2' వెబ్‌సిరీస్ ప్రమోషన్లలో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో కమల్ హాసన్ వివాదంపై రానా తన అభిప్రాయాన్ని పంచుకున్నాడు."సోషల్ మీడియా అనేది అభిప్రాయాలు వ్యక్తపరిచే వేదికగా మారిపోయింది. ఒకప్పుడు ఇలాంటి పరిస్థితి లేదు. ఇప్పుడు ప్రతి చిన్న విషయం కూడా రాజకీయ రంగు పులుముకుంటోంది, వివాదాస్పదంగా మారుతోంది" అని రానా పేర్కొన్నాడు. 'తమిళం నుంచే కన్నడ పుట్టింది' అన్న కమల్ వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (కేఎఫ్‌సీసీ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. 'థగ్ లైఫ్' సినిమాను కర్ణాటకలో నిషేధించాలంటూ ఆ రాష్ట్ర హైకోర్టును కూడా ఆశ్రయించింది.న్యాయస్థానం ఈ విషయంలో జోక్యం చేసుకుని అసహనం వ్యక్తం చేసినప్పటికీ కమల్ మాత్రం కేఎఫ్‌సీసీకి రాసిన లేఖలో క్షమాపణ చెప్పకపోవడం గమనార్హం. అంతేకాకుండా, తన సినిమాను కర్ణాటకలో విడుదల చేయబోనని కమల్ హాసన్ కోర్టుకు తెలియజేశాడు. దీంతో, 'థగ్ లైఫ్' సినిమా నేడు కర్ణాటక మినహా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.ఈ అంశంపై బాలీవుడ్ నటుడు అభిషేక్ బెనర్జీ కూడా స్పందించాడు. "ప్రస్తుతం కన్నడ-తమిళ భాషలపై ఎలాంటి చర్చ నడుస్తోందో, నేను ముంబయి వచ్చిన కొత్తలో మరాఠీ-బిహారీ భాషలపై కూడా ఇలాంటి చర్చే జరిగింది. కొందరు కేవలం అటెన్షన్ కోసమే ఇలాంటి వివాదాలు సృష్టిస్తుంటారు" అని అన్నాడు.




# అనుష్కను చూస్తూ కిందపడ్డ వాహనదారులు

## వేదం పోస్టర్‌పై నెట్టింట వైరల్

టాలీవుడ్ గోల్డెన్ లెగ్ అనుష్క గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అవుతుంది. మామూలుగా ఒక హీరోయిన్ కెరీర్ మహా అయితే పదేళ్లు ఉంటుంది. గట్టిగా నిలుపుకుంటే మరో 5 ఏళు వేసుకున్న 15 ఏళ్లు. కానీ.. అనుష్క మాత్రం దాదాపు రెండు దశాబ్దాలుగా ఇండస్ట్రీలో ఉంది. ఉండటమే కాదు.. ఇప్పటికీ అంతే క్రేజ్.సరిగ్గా 2005లో 'సూపర్' సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ- ఇచ్చి.. ఫస్ట్ సినిమాతోనే మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఆ తర్వాత మళ్లీ అనుష్క వెనక్కి తిరిగి చూసుకోలేదు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో హిట్ల మీద హిట్లు- కొడుతూ తిరుగులేని క్రేజ్ సంపాదించుకుంది. అయితే కెరీర్ పీక్స్‌లో ఉండగా పాత్రల విషయంలో హీరోయిన్‌లు చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. కానీ అనుష్క తన కెరీర్‌లో కొన్ని రిస్కీ పాత్రలు కూడా చేసింది. అందులో ఆమె 'వేదం' చిత్రంలో చేసిన వేశ్య పాత్ర ఒకటి.దర్శకుడు క్రిష్ జాగర్లమూడి తెరకెక్కించిన ఈ సినిమా రిలీజ్ అయి 15 ఏళ్లు పూర్తి చేసుకుంది. దీంతో రీసెంట్ ఈ మూవీ రిలీజ్ టైం లో జరిగిన సంఘటన ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. అయితే వేదం సినిమా ప్రమోషన్ కోసం అనుష్క పసుపు చీర కట్టుకొని వెనక్కి తిరిగి చూస్తున్న స్టిల్స్ తెగ వాడేశారు. పలు చోట్ల హోర్డింగ్ కూడా పెట్టారు. అయితే పంజాగుట్ట సర్కిల్ లో కూడా అనుష్క వెనక్కి తిరిగి చూస్తున్న ఫొటోని చాలా పెద్దగా పెట్టారట. అయితే అనుష్కని చూస్తూ వాహనదారులు యాక్సిడెంట్ల బారిన పడడం అప్పట్లో చర్చనీయాంశం అయింది. దాదాపు 40 మైనర్ యాక్సిడెంట్స్ జరగడంతో పోలీసులు ఏఐఃఈ అధికారులతో కలిసి అనుష్క హోర్డింగ్ ని తొలగించారట. ప్రజంట్ ఈ న్యూస్ తెగ వైరల్ అవుతుంది.

# హరిహర వీర మల్లు మరోమారు వాయిదా?

## విజువల్ ఎఫెక్ట్ పనులు అసంపూర్తితో నిర్ణయం



ఈ నెల 12న రావాల్సిన 'హరిహర వీర మల్లు' వాయిదా పడినట్టే కనిపిస్తోంది! విజువల్ ఎఫెక్ట్స్ పనులు పూర్తి కాకపోవడంతో మరోమారు సినిమాని వాయిదా వేయాలని నిర్ణయించారు. కొత్త తేదీ ఖరారుపై ప్రస్తుతం చిత్రబృందం కసరత్తులు చేస్తోంది. వచ్చే నెలలో సినిమాని విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. తేదీపై స్పష్టత వచ్చిన వెంటనే చిత్రబృందం అధికారికంగా ప్రకటించనుంది. ఐదేళ్ల కిందట మొదలైన ఈ సినిమా, సుదీర్ఘకాలం సెట్స్‌పైనే ఉంది. ఇటీవలే చిత్రీకరణ పూర్తయింది. 12న విడుదల చేయాలని నిర్ణయించిన చిత్రబృందం, ఆ మేరకు ప్రచార కార్యక్రమాల్ని నిర్వహించింది. అయితే . పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా నటించిన చిత్రమిది. నిధి అగర్వాల్ కథానాయిక. క్రిష్ జాగర్లమూడి, జ్యోతికృష్ణ దర్శకులు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్ రావు నిర్మిస్తున్నారు. ఎ.ఎమ్.రత్నం సమర్పకులు. మొఘల్ సామ్రాజ్యం నేపథ్యంలో సాగే కథ ఇది. ఈ చిత్రానికి కీరవాణి స్వరకర్త. పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'ఓజీ' చిత్రీకరణ వడివడిగా సాగుతోంది. ఇటీవలే ముంబయి షెడ్యూల్‌ని పూర్తి చేసుకున్న ఈ చిత్రం గురువారం నుంచి విజయవాడలో చిత్రీకరణ చేసుకోనుంది. ఈ షెడ్యూల్‌తోనే సినిమా పూర్తి కానున్నట్టు సమాచారం. సుజీత్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని డి.వి.వి.దానయ్య నిర్మిస్తున్నారు. సెప్టెంబరు 25న సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్టు ఇటీవలే నిర్మాత అధికారికంగా ప్రకటించారు.


# రామోజీ ఫిలిం సిటీలో అగ్రతారల సందడి

## ఎన్టీఆర్, ప్రభాస్ మూవీల చిత్రీకరణ



రామోజీ ఫిల్మ్ సిటీలో సినిమాల చిత్రీకరణ హంగామా మళ్లీ మొదలయ్యింది. ప్రస్తుతం ప్రభాస్, ఎన్టీఆర్‌లు ఆర్‌ఎఫ్‌సీలో షూటింగ్‌లతో బిజీబిజీగా గడుపుతున్నారు. భారీ అంచనాలున్న పాన్ ఇండియా ప్రాజెక్టుల్లో ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ చిత్రం ముందు వరుసలో ఉంటుంది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇటీవలే ఈ సినిమా చిత్రీకరణ అధికారికంగా మొదలైంది. ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో ఈ సినిమా చిత్రీకరణ జరుగుతోంది. ఇందులో భాగంగానే ఎన్టీఆర్‌తో పాటు- 2000 మంది జూనియర్ ఆర్టిస్టులతో ఈ చిత్రానికి సంబంధించిన కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. పీరియాడిక్ మాస్ యాక్షన్ కథతో రూపొందుతున్న ఈ సినిమాకి 'డ్రాగన్' అనే పేరు పరిశీలనలో ఉంది. ఇందులో ఎన్టీఆర్ సరసన రుక్మిణీ వసంత్ నటిస్తున్నట్లు- సమాచారం. కల్యాణ్‌రామ్ నందమూరి, నవీన్ ఎర్నేని, రవిశంకర్ యలమంచిలి, హరికృష్ణ కొసరాజు నిర్మిస్తున్న ఈ చిత్రం 2026 జూన్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. 'సలార్', 'కల్కి2898ఏడీ' చిత్రాలతో వరుస విజయాలందుకొని జోరు మీదున్నారు అగ్రకథానాయకుడు ప్రభాస్. ప్రస్తుతం ఆయన తన తదుపరి సినిమాల చిత్రీకరణల్ని పరుగులు పెట్టిస్తున్నారు. ప్రభాస్ ప్రధాన పాత్రలో హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న చిత్రం 'ఫౌజీ' (వర్కింగ్ -టైటిల్). 1940ల కాలం నాటి కథతో వార్ డ్రామాగా మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఈ చిత్రంతోనే ఇమాన్వి కథానాయికగా పరిచయం అవుతోంది. తాజాగా ఈ సినిమాలోని కొన్ని కీలక సన్నివేశాలను ఆర్‌ఎఫ్‌సీలో తెరకెక్కిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రభాస్‌పై టింబర్ డిపో నేపథ్యంలో సాగే సన్నివేశాలను తీర్చిదిద్దుతున్నారు. చారిత్రక అంశాలతో ముడిపడిన ఈ సినిమాలో మిథున్ చక్రవర్తి, జయసుధ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# పళని మురుగన్‌ను దర్శించుకున్న సూర్య



కోలీవుడ్ స్టార్ నటుడు సూర్య పళని మురుగన్ ఆలయాన్ని దర్శించుకున్నాడు. గురువారం ఉదయం పళనికి వెళ్లిన సూర్య, దర్శకుడు వెంకీ అట్లూరి, నిర్మాత నాగవంశీ మురుగన్‌ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకముందు సూర్య రాకతో ఆలయ అధికారులు ఆయనకు ఘనస్వాగతం పలికి దర్శనానంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి.రెట్రో సినిమా తర్వాత సూర్య తన తదుపరి చిత్రం వెంకీ అట్లూరితో చేస్తున్న విషయం తెలిసిందే. 'సూర్య 46 అంటూ రాబోతున్న ఈ ప్రాజెక్ట్ త్వరలోనే షూటింగ్ ప్రారంభించనుంది. ఈ సందర్భంగానే సూర్య స్వామివారి ఆశీస్సులు తీసుకోవడానికి ఆలయాన్ని సందర్శించినట్లు తెలుస్తోంది. ఆలయానికి వచ్చిన సూర్య క్లీన్ షేవ్‌లో కనిపించడంతో ఆయన లుక్ వైరల్‌గా మారింది. సూర్య 46 షూటింగ్ జూన్ 9న స్టార్ట్ కాబోతున్నట్లు- సమాచారం. ఈ చిత్రంలో సూర్య సరసన మమితా బైజు కథానాయికగా నటిస్తున్నారు. అంతేకాకుండా, రవీనా టాండన్ మరియు రాధిక కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు.